

శ్రీవారి 'అష్టోత్తర శతఘటాభిషేకం'

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 01 మార్చి , 2026 | పేజీలు : 06

# సేవే లక్ష్యంగా!

## ఉదారత చాటుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

# అభివృద్ధికి అడుగు!!





**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధికి అడుగులు వేస్తూనే తన స్వంత ఖర్చులతో ప్రజా సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన ప్రమాణం స్వీకారం చేసిన ఆమె 27వ తేదీన చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. చైర్‌పర్సన్‌గా ఎన్నికైన నాటి నుండి పట్టణాభివృద్ధికి అడుగులు వేస్తూనే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలోని 17వ వార్డు అమ్మగార్డెన్ సమీపంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని అక్కడ నివాసం ఉంటుండగా వారి ఇండ్ల చుట్టూ మురుగునీరు చేరి బయటకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాటి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోకపోవడంతో వారి సమస్య సమస్యగానే ఉండిపోయింది. నూతనంగా చైర్‌పర్సన్‌గా ఎన్నికైన నివేదిత లక్షాది దృష్టికి తీసుకవెళ్ళగా తన సొంత జెసిబి సహాయంతో ఇండ్ల చుట్టూ ఉన్న మురుగును తొలగించి నాలుగేండ్ల సమస్యను కేవలం నాలుగు గంటల్లోనే పరిష్కరించి మట్టి రోడ్డును వేశారు. దీంతో అక్కడ నివాసం ఉంటున్న వారి సమస్య తొలగిపోయింది. ఇదిలా ఉంటే మురుగు కాల్వలలో పేరుకపోయిన చెత్త, మురుగును తొలగించేందుకు మున్సిపాలిటి జెసిబి రిపేర్‌లో ఉండడంతో తన సొంత జెసిబితో గత 15 రోజులుగా పట్టణంలోని మురుగు కాల్వల్లో ఉన్న షిల్ట్‌ను తొలగిస్తున్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని అధికారులు మిషన్ భగీరథ పైపులైన్లను గత 5 రోజుల నుండి మరమ్మత్తులు చేస్తున్నారు. దీనితో పట్టణంలో త్రాగునీటి నీటిసరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పట్టణ ప్రజలు పడుతున్న నీటి తిప్పలను చూసి మున్సిపాలిటిలో ఉన్న వాటర్ ట్యాంకర్లు సరిపడ లేకపోవడంతో ఆమె తనకు ఉన్న మూడు వాటర్ ట్యాంకులతోపాటు మున్సిపాలిటిపై భారం పడకుండా కొంతమంది కాంట్రాక్టర్ల వద్ద ఉన్న వాటర్ ట్యాంకర్లను ఉచితంగా అడిగి మొత్తం 25 వాటర్ ట్యాంకర్లతో పట్టణంలోని 48 వార్డులకు నీటిని సరఫరా చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఎన్నికల ముందు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 46వ వార్డులో 60 ఫీట్ల రోడ్డు నుండి చర్చి కంపౌండ్ వెళ్ళేందుకు ప్రధాన నాలాపై దాదాపు రూ.50లక్షల వ్యయం తో బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఆ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఒకవైపు సేవే లక్ష్యంగా స్వంత డబ్బుతో ముం దుకు సాగుతున్న ఆమె మరోవైపు అభివృద్ధికి అడుగులు వేస్తుండడంతో ప్రజలు హర్షిస్తున్నారు. చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మున్ముందు ప్రజాసేవ ఇలానే చేసి గత రెండేండ్లుగా కుంటుపడిన పట్టణాభివృద్ధిని పరుగులు పెట్టించాలని కోరుతున్నారు.

## ఉపాధిహామీ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు పురోగతిపై పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో 10 మందికి తక్కువ మంది పనివారితో పనులు కొనసాగిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపిడిఓలు), ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష జరిపారు. గ్రామాల్లో ఎక్కువ మంది ఉపాధి హామీ పని వారు పనిలోకి తీసుకురావడం, ప్రగతిలో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయడం, లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. తదుపరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఇందిరమ్మ గృహనిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ వేతనాలు మరియు మెటీరియల్ చెల్లింపుల లక్ష్యాలను సమయానికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నేడు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మునుగోడు :** మండల కేంద్రంలో లక్ష్మీదేవి గూడెంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసేందుకు ఆదివారం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాఠశాల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతోపాటు ఉన్నత అధికారులు హాజరవుతున్నారని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునుగోడు మండల తాహసిల్దార్ నరేష్,ఎంపీడీవో యుగంధర్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల సృజనాత్మకతకు విజ్ఞాన ప్రదర్శన

**ప్రజాపక్షం/నందికొండ:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. సివి రామన్చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాస్త్రీయ నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనల పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.

## వరంగల్ రాష్ట్ర మహాసభకు నల్లగొండ నుంచి కార్మికులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శనివారం వరంగల్ లో జరుగుతున్న మెడకల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభకు నల్లగొండ నుంచి కార్మికులు బయలుదేరి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాల పెంచకుండా ప్రభుత్వం కాంట్రాక్టర్లు కార్మికులతో పెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు.ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు సేవలందిస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అన్నారు. టెండర్ల కాలపరిమితి ముగిసిన కొత్త టెండర్లు పిలవకుండా పాతవారితోనే పని చేయిస్తున్నారని ఆరోపించారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కార్మికుల కాంట్రాక్టు యూనియన్ నాయకులు ఏం యాదగిరి,పి ఎల్లమ్మ,సిహెచ్ నిర్మల,ఏ లింగస్వామి,టి పద్మ,ఉషమ్మ,భాగ్యమ్మ,ఏ పద్మ,శ్రీదేవి,ఎన్ రేణుక తదితరులు పాల్గొన్నారు.





## శ్రీచైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో సైన్స్‌పెయిర్

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని గణేష్ నగర్‌లో గల శ్రీచైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో శనివారం సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ జివో ప్రెసిడెంట్ భూపాల్‌రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేందర్, ఈజీఎం మురళి కృష్ణ లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, జీవులు ఎలా చలిని తట్టుకుంటాయో తెలుసుకోవడమే సైన్స్ అని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు పరిశీలించి బహుమతులు అందజేశారు. ఆర్‌ఐ దండ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వీరారెడ్డి, గోపాలరెడ్డి, ప్రవీణ్, డిఎన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈసిసిఈ డే కార్యక్రమం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని 13వ వార్డు అంబేద్కర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం3లో శనివారం ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషనల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ చిన్నపంగు సావిత్రి పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు, కిశోర బాలికలకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల నాలుగో శనివారం చిన్నారులకు టీకాలు వేసే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునిత, ఆయా లక్ష్మి, ఎఎన్ఎం ప్రశాంతి, సృజన, సంధ్య, హేమలత, ఎఎల్ఎమ్ఎసి కమిటి సభ్యులు, తల్లులు జోజారాణి, విజయనిర్మల, స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్శిటి పరీక్ష కేంద్రాన్ని పరిశీలన

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్ష కేంద్రాన్ని బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి జాయింట్ డైరెక్టర్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి.ధర్మానాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10 కేంద్రాల్లో యూజీ థర్డ్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 4వ నుండి మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, మాస్ కాపియింగ్‌కు అవకాశం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, కోఆర్డినేటర్ జి.సైదులు, జర్నలిజం విభాగం డాక్టర్ యాదిగిరిగౌడ్, సైదిరెడ్డి, ప్రాన్సిస్, ఎస్ఎం రఫీ, జాక్టో సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

### ...ఎంఎల్ఏ బాలునాయక్

**ప్రజాపక్షం/డిండి;** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి, వావిల్‌కోల్, రహమంతాపూర్, కందుకూరు, సింగరాజుపల్లి, తవక్లాపూర్ గ్రామాలలో నూతనంగా రూ. 10లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులకు సంబంధింత అధికారులు,స్థానిక సర్పంచ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. కందుకూరులో స్కూల్ కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన, సిసి రోడ్డును ప్రారంభించారు. గ్రామస్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శక్రుతండాలో రూ. 5లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తవక్లాపూర్ గ్రామం నుండి వీరబోయిన వై జంక్షన్ వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చెరుకుపల్లి గ్రామంలో సినియర్ నాయకులు అడపాల పర్వత్‌రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, పర్వత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, రజిత జంగారెడ్డి, రాములమ్మ, కొడంల్, కృష్ణయ్య, విజేందర్‌రెడ్డి, జగన్, ఏపిఎం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



# పరిశోధన దృక్పదాన్ని పెంపొందించుకోవాలి




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థులు చిన్న వయసులోనే పరిశోధన దృక్పదాన్ని పెంపోందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, సిఐ చరమంద రాజు అన్నారరు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురష్కరించుకుని నిర్వహించిన సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనను వార్డు కౌన్సిలర్ దొంతిరెడ్డి పద్మతో కలిసి ప్రారంభించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సైన్స్ మన జీవితంలో ప్రతి అడుగులోనూ భాగమై ఉందన్నారు. విజ్ఞానశాస్త్రం సమాజ సమస్యలకు పరిష్కార మర్గాలను చూపగలదని విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చిన్న నాటి నుండే మంచి లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణరావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్‌రెడ్డి, సులభ చంద్రశేఖర్, కోడి ఉపేందర్, డిఎన్ ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సివి రామన్ సేవలను స్పూర్తిగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** సివి రామన్ సేవలను స్పూర్తిగా తీసుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వ బడిలో ఉన్న సమస్యలను మున్సిపాలిటి శాఖ ద్వారా పరిష్కారం చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు విద్యార్థులకు హామీ ఇచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ సర్కిల్ సారధ్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ పరికరాలను మండల విద్యాధికారి సలీంషరిఫ్‌తో కలిసి పరిశీలించారు. పాఠశాల పూర్వ విద్యార్థిగా పాఠశాలలో ఆడిటోరియంలో నీరు నిల్వలేకుండా సమస్యను పరిష్కరిస్తామని కౌన్సిలర్ గురవమ్మ సైదిబాబుయాదవ్ తెలిపారు. సైన్స్ బొమ్మల రంగోలి, సైన్స్ ప్రయోగాల ఎగ్జిబిషన్, మట్టికుండలతో చలివేంద్రం, డస్ట్ బిన్నుల ఏర్పాటు, సీడ్ బాల్స్, క్విజ్ టాలెంట్ టెస్టులతో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి హరికిషన్, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాసరెడ్డి, కళ్యాణి, హేమలత, అశోక్ గౌడ్, కోదాడ పట్టణ సీనియర్ సిటిజన్ ఎస్‌కె బాషు మియా, దనమూర్తి పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/వలిగొండ :** కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ ఉపకార వేతనానికి టేతనానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని దంతూరి హరిణి ఎంపికయ్యారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ తెలిపారు. ఈ నేషనల్ స్కాలర్షిప్ ఎంపిక కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో దంతూరి హరిణి చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి స్కాలర్షిప్ ఎంపికయ్యారు. ఈ స్కాలర్షిప్ తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 ఉపకార వేతనం అందుకుంటారు. గ్రామ సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేగూరి పద్మమ్మ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామంలో బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న హిందువేర్ పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవ్య శృతి అరవింద్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం క్షేమంగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందూ వేర్ పరిశ్రమ సీనియర్ మేనేజర్ రమేష్ బాబు, ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, డాక్టర్ నికిత, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, జిపిఓ రమేష్ రావు, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్ పాల్గొన్నారు.



## మార్చి 28న జాతీయ లోక్ ఆదాలత్

**ప్రజాపక్షం/ భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కోర్టు భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగులో ఉన్న క్రిమినల్ కేసులును, నాన్ బెయలబుల్ వారంట్లు, జైలులో ఉన్న ఖైదీల కేసుల పరిష్కారం అంశాలపై చర్చించి, త్వరితగతిన కేసుల పరిష్కారం, పెండింగ్ జాప్యాన్ని తగ్గించటం, జైలులో ఉన్న వారి కేసులు పరిష్కారం, న్యాయ సహాయం, సాక్షి రక్షణ పథకం, 2018 అమలు అంశాలపై చర్చించి తగు సూచనలను జిల్లా న్యాయధికారులకు, పోలీసు వారికి జారి చేశారు. మార్చి 28వ తేదీన జాతీయ లోక్ ఆదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణములలో నిర్వహించబడుతాయని, ఈ అవకాశాన్ని కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత, అదనపు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ లక్ష్మి నారాయణ, సబ్ జైలు సురింటెండెంట్ నెహ్రు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం త్వరలో నల్లగొండలో ఏర్పాటు చేయనున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి జాయింట్ డైరెక్టర్ ధర్మనాయక్ తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో జరుగుతున్న దూర విద్య పరీక్ష కేంద్రాన్ని శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు జరుగుతున్నాయో లేదా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. ఏ విధమైన మాస్ కాఫియింగ్‌కి పాల్పడకుండా పకడ్బందిగా పరీక్షలు నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావును, కోఆర్డినేటర్ బాలరాజు, జాక్టో సైదానాయక్, కళాశాల సిబ్బందిని అభినందించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి దూరవిద్య నభ్యసించి గ్రూప్1, 2 ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు.

## చలో కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు మార్చి 1వ తేదీ ఆదివారం నిర్వహించే కృతజ్ఞతా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కార్యదర్శి కది రేనీ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ మల్లం వెంకటేశం, కొండూరు శ్రీరాములు, కన్నెకంటి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీ బుడ్డోనితండాలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద పూజ, ధ్వజ ప్రతిష్ట పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎంఎల్ఏను, ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్, చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## అభిషేక నివేదన

**ప్రజాపక్షం/వలిగొండ :** శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వెంకటాపురం మండలం వలిగొండ 3.3.2026 మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా అభిషేకం నివేదన నిర్వహించి ఉదయం 7.0 గంటలకు నుండి ఆలయం ద్వారా బంధనం చేసి మరుసటి రోజు తేదీ 4.3.2026 బుధవారం రోజున సంప్రోక్షణ అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 7. గంటల నుండి అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు దర్శనాలు ప్రారంభమవునని కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలియజేశారు.

## స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఉపాధ్యాయ వేషాదారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు పలు వేషాదారణలో నటించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా జెరుపోతుల తులసి, జిల్లా కలెక్టర్‌గా పాక రుషికేష్ యాదవ్, జడ్‌పి చైర్‌పర్సన్‌గా కుంభం జశ్విత, డిఇఓగా గోళ్ళ తరుణ్, ఎంపిడిఓగా వల్లాల లక్ష్మి ప్రసన్న, ఎంఈఓగా బొల్లం మనోహర్, హెచ్‌ఎంగా రేపని వర్షిత, వీరితోపాటుగా టీచర్లుగా, గన్‌మెన్లుగా విద్యార్థులు వివిధ పాత్రల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, హెచ్‌ఎం విమలకుమారి, టీచర్లు సిహెచ్ వెంకటేశ్వర్లు, జి ఇందిర, జి మంజుల, సిహెచ్ నాగరాజు, వి యాదగిరి, ఆర్ నాగరాజు, బి రమేష్ పాల్గొన్నారు.

## అంతయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎలమకంటి అంతయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు అన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, నాయకులు శిగ నసీర్ గౌడ్, నర్సింగ కృష్ణమూర్తి, ఎల్లంల కొమిరెల్లి, వల్లాల ఖాజా, బొల్లం సైదులు తదితరులు ఉన్నారు.



## టిజిఎంఎఫ్‌సి ఆధ్వర్యంలో రెండు పథకాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ (టిజిఎంఎఫ్‌సి) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పథకం కింద రెండు ముఖ్యమైన పథకాలను తీసుకువచ్చినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టి నర్సింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కా కాశా ముస్లీం వర్గానికి టూల్‌కిట్లు, జనరేటర్ల పంపిణీ, మరో పథకం ద్వారా మైనార్టీ యువతకు ఈస్కూటర్ల పంపిణీ (పైలట్ ప్రాజెక్ట్) 202526 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి తీసుకవచ్చినట్లు వివరించారు. రాళ్లు కత్తిరించే వృత్తి వారి కోసం పేద తుర్కా కాశా ముస్లీం వర్గానికి చెందిన ప్రతి లబ్ధిదారుడికి రూ.60వేల చొప్పున, రూ.10వేల టూల్‌కిట్, రూ.50వేల విలువైన జనరేటర్‌ను 100శాతం సబ్సిడితో ఒకేసారి అందించబడుతుందన్నారు. మైనార్టీ యువత (పురుషులు)కు ఈ స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు రూ.1.50లక్షలు కాగా ఇందులో 80శాతం సబ్సిడీ (రూ.1.20లక్షలు) ప్రభుత్వం అందిస్తుంది, మిగిలిన 20శాతం (రూ.30వేలు) లబ్ధిదారుడు వాటాగా ఉంటుందన్నారు. ఎంపికైన లబ్ధిదారులను ఉబర్/రాపిడో/ఓలా వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని పేర్కొన్నారు. ఈ రెండు పథకాల కోసం ఆన్‌లైన్‌లో ఈనెల 20 ఉదయం 10.30 గంటల నుండి తేది. 01.03.2026 రాత్రి 11.59 గంటల వరకు దరాఖస్తు చేసుకోవాలన్నారు. ఇందు కోసం తుర్కా కాశా ముస్లీం కమ్యునిటి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డుతోపాటు వయస్సు 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలన్నారు. అంతేకాకుండా గత 5 సంవత్సరాలలో టిజిఎమ్ఎఫ్‌సి ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన తుర్కా కాశా ముస్లీం, మైనార్టీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆటపాటలతో చిన్నారులు ఉల్లాసంగా ఉండాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఆటపాటలతో చిన్నారులు ఉల్లాసంగా ఉండాలని కాని నేడు పిల్లలు తమ బాల్యం సెల్‌ఫోన్లు, రీల్స్‌లో బందీ అవుతుందని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, సామాజిక కార్యకర్త కుంభం రాంమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు విద్యను అభ్యసించడంతోపాటు ఆటలు ఆడుకోవడం కోసం రూ.80వేల స్వంత నిధులతో రూపొందించిన ఆటల ప్రపంచం పార్కును ఎంఈఓ బాలు నాయక్, సర్పంచ్ బింగి కృష్ణమూర్తితో కలిసి దాత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థి కుంభం రాంమూర్తి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విమలకుమారి, ఏపిఎస్ చైర్‌పర్సన్ కాగితాల కరుణ, రిటైర్డ్ టీచర్ ఎల్లంల కొమిరెల్లి, పూర్వ విద్యార్థి పోలెబోయిన కిరణ్ కుమార్, టీచర్లు సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వేతనాల రిపోర్టును ఖండించిన పిఆర్‌టియుటిఎస్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన పిఆర్టియూటిఎస్ అత్యవసర కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాశెట్టి విష్ణు, సంకెపల్లి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషన్ ఇటీవల ముఖ్యమంత్రి సమర్పించిన రిపోర్టులో ఉపాధ్యాయ వేతనాలపై స్పందించడం అత్యంత విచారించదగ్గ అంశమని, కమీషన్ తన పరిధిలో లేని అంశం పట్ల స్పందించడం ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. తక్షణమే రిపోర్టులో మార్పులు చేసి తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ప్రయత్నం చేయాలని, ఉపాధ్యాయులు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే ప్రయత్నం కొనసాగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గంధం శ్రీధర్, కాటబత్తిని అంబాదాసు, నీల రమేష్, బుర్రి రామ్మోహన్ పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్‌ను కలిసిన గానుగుబండ గ్రామపెద్దలు



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మండలంలోని గానుగుబండ గ్రామ వాస్తవ్యులు, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని హైదరాబాద్‌లోని లోకిభవన్‌లో గానుగుబండ గ్రామ పెద్దలు, నాయకులు కలిసి వారిని శాలువా, బొకెలతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని సమస్యలను వారికి వివరించారు. గ్రామంలో ఆయనకు ఉండబడిన దాదాపు 22 గుంటల ఇల్లును గ్రామంలో ఫంక్షన్ హాల్ నిర్మించుకొనుటకు గ్రామ పంచాయితీకి ఇవ్వమని, సిసి రోడ్లు, కర్విరాల నుండి వెంపటికి డాంబర్ రోడ్డు, 50 ఇండ్లు మంజూరి చేయించాలని కోరారు. అనంతరం నల్లు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకొని తెలంగాణ ప్రభుత్వానికి రిఫర్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లు అశోక్ రెడ్డి, నల్లు చిత్తరంజన్ రెడ్డి, బీంరెడ్డి దయాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల సుధాకర్ రెడ్డి, సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కర్ణాకర్, మాజీ ఎంపిపి గుండగాని కవిత రాములు గౌడ్, మాజీ సర్పంచ్ నల్లు రాంచంద్రారెడ్డి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ కార్యక్రమం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వైభవంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు నమూనాలు, ప్రాజెక్టులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్ పాల్గొన్నారు.



## అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సరైన భోజనం చేయడంతోపాటు తగినంత నిద్ర తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలన్నారు. పరీక్షా కేంద్రాలన్నింటిలో శిక్షణ పొందిన పారామెడికల్ సిబ్బందిని నియమించి, అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అన్నివేళలా అవసరమైన ఆరోగ్య, వైద్య సేవలను అందించడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## సుదీర్ఘకాలం సేవలందించడం గొప్పవిషయం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పోలీసు డిపార్టుమెంట్‌లో సుదీర్ఘ కాలం సేవలు అందించడం గొప్ప విషయం, అభినందనీయమని జిల్లా అదనపు ఎస్‌పి రవీందర్ అన్నారు. నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వెంకన్న ఉద్యోగ విరమణ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారు ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్మెంట్ అనేది వయస్సుకే కాని మనసుకు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, డిఎస్‌పి నరసింహచారి, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జెనెక్స్-2026 ప్రదర్శన



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా శనివారం 'జెనెక్స్2026' పేరుతో పోచంపల్లి మండలం, దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన విద్యార్థుల విశేషంగా ఆకర్షించింది.యూనివర్సిటీలో బయో టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎక్స్పోలో శాస్త్ర సాంకేతిక అంశాలకు సంబంధించి విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ సృజనాత్మకతతో సరికొత్త ఆవిష్కరణలను ప్రదర్శించి సందర్శకుల ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో 'జెనెక్స్2026' వేదికగా నిలిచిందని అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, హెచ్‌ఓడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని కొండపై కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవ, జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ హాజరై స్వామి వారిని దర్శించుకొని వేదపండితుల మంత్రోచ్ఛరనల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ప్రార్థించారు. రథోత్సవం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





## స్త్రీ శక్తి భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని వావిల్‌కోల్ గ్రామ సంఘ బంధం స్త్రీ శక్తి భవనాన్ని శనివారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి రూ. 10లక్షలు ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. వావిల్‌కోల్ గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సర్పంచ్ పేర్వాల రజిత జంగారెడ్డికి పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేర్వాల రజిత జంగారెడ్డి, ఏపిఎం విజయ్‌కుమార్, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, కౌన్సిలర్‌లకు సన్మానం




**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఎన్‌విటి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కృష్ణ కిషోర్, పంతులాల్‌నాయక్, సురేష్, సన్నీ, కరుణాకర్, జయలక్ష్మి, రాజేష్, కిరణ్, సాయి, క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలోని వివిధ గ్రామాలలో 20 వ్యవసాయ బోరు బావులు ఎస్‌టిఎస్‌డిఎఫ్ పథకం ద్వారా, 7 వ్యవసాయ బోరు బావులు ఎస్‌సిఎస్‌డిఎఫ్ పథకం ద్వారా బోరు బావులు డ్రిల్లింగ్ చేయుటకు వాల్టా రిజిస్ట్రేషన్ కలిగిన రిగ్గు యాజమానులు ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా భూగర్భజల శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. అర్హత కలిగిన యజమానులు తేది. 02.03.2026 నుండి తేది.05.03.2026 వరకు జిల్లా భూగర్భజల శాఖ కార్యాలయం, సూర్యాపేట నందు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## పౌర హక్కులను భంగం కలిగించొద్దు

**ప్రజాపక్షం/మోతె :** పౌర హక్కులను ఏ ఒక్కరు భంగం కలిగించవద్దని సర్పంచ్ దోసపాటి అనురాధ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా, ఎలాంటి వివక్షత, అంటరానితనాన్ని, అవహేళనలు లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కవిత, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, జిపిఓ సైదులు, ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి, వార్డు మెంబర్ దోసపాటి రాము పాల్గొన్నారు.

## టైలర్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని చౌరస్తాలో అంతర్జాతీయ టైలర్స్ డే వేడుకలను దర్జీలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శరీరానికి అలంకారం, వ్యక్తిత్వానికి అందం ఇచ్చే కల ఒక్క దర్జీలకు మాత్రమే ఉందన్నారు. ఈకార్యక్రమంలో దర్జీలు చిలువేరు శ్రావణ్, దోమకొండ నవీన్, రాచర్ల హరి, కొక్కు సైదులు, రుబెన్, సురేష్, సతీష్, అరవింద్, వీరేష్, నగేష్, శివచారి, రాపర్తి సతీష్, గిరి శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్‌డే

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కుట్టుమిషన్ కనిపెట్టి లక్షలాది మందికి జీవన ఉపాధి కల్పించిన కుట్టుమిషన్ పితామహుడు విలియమ్స్ హోవే సంస్మరణార్థం ఫిబ్రవరి 28న టైలర్స్‌డేను టైలర్స్ సోదరులు, సోదరిమణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ పార్కు వద్ద జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు బాజీ ఉల్లా అధ్యక్షతన జరిగిన టైలర్ సభనందు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని టైలర్స్ జెండా ఆవిష్కరించారు. అనంతరం బాజీ ఉల్లా పర్వతపు సతీష్ నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



చైర్మన్ మాట్లాడుతూ నిరుపేద టైలర్స్ కుటుంబాలను ఆదుకుంటామని, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, ఫించన్లు ఇప్పిస్తామని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కోలా ఉదయభాను పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మహోదయ్ మాట్లాడుతూ ఎంఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల కేటాయింపులలో రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, కేవలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లకు మాత్రమే నిధులను కేటాయిస్తూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచన సర్పంచ్‌లకు మాత్రం నిధులు కేటాయించకపోవడం ద్వారా గ్రామ పంచాయతీలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయే రాష్ట్ర ప్రభుత్వానికే తెలియాలని అన్నారు. నిధుల కేటాయింపులలో ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లకు మాత్రమే ఇవ్వడం ద్వారా చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు. తక్షణమే అన్ని గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించి గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చినవారిలో మాజీ జెడ్పిటిసి రామకృష్ణరెడ్డి, పాండరి, సర్పంచ్‌లు మహోదయ్, లిల్లీగణేష్, మహేష్, కవిత శ్రీనివాస్, అనిత శ్రీనివాస్, రమణమ్మ, యాదమ్మ, నాయకులు నగేష్, మొగులాల్, రాజు తదితరులు ఉన్నారు.

## నకిలి ఫోన్ పే ద్వారా వ్యాపారస్తులను మోసం చేస్తున్న వ్యక్తులు అరెస్టు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఫోన్‌పే ల ద్వారా మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జగ్గయ్యపేటకు చెందిన ముత్యాల గోపి కళ్యాణ్, సిద్దాపురం కార్తీక్ ఇరువురు కలిసి వారి స్నేహితుల ఫోన్‌పే వారి సెల్‌ఫోన్‌లలో డౌన్‌లొడ్ చేసుకుని అద్దెకు ఒక కారు తీసుకుని వివిధ ప్రాంతాల్లో చిల్లర దుకాణాల వద్దకు వెళ్లి సరుకులు కొనుగోలు చేసి, నకిలి ఫోన్ పే యాప్‌తో డబ్బులు చెల్లించినట్లు వ్యాపారులను నమ్మించి రెండు లక్షల 6వేల747 రూపాయల కిరాణ సరుకులు తీసుకెళ్లి గుర్తు తెలియని వ్యక్తులను తక్కువ ధరలకు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు సిఐ చరమందరాజు తెలిపారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో పోలీసుల వాహనాల తనిఖీ చేస్తున్న సమ




యంలో నెంబర్ ప్లేట్ లేని వ్యక్తి కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. గోపి కళ్యాణ్, కార్తీక్ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి లక్షా 26వేల నగదు, రెండు మొబైల్స్ కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ ఎస్ఐ బండిమోహన్, గరిడేపల్లి ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 రోజుల పని దినం కల్పించాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ పీస్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమస్యల గురించి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్, రాష్ట్ర నాయకులకు వారి సమస్యల గురించి వినతిపత్ర సమర్పించారు. విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో మీటర్ రీడర్స్‌గా గత 15 సంవత్సరాల నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తీసుకుంటూ లైన్మెన్‌ల కింద పనులు చేసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి పూర్తి బాధ్యతతో పనులు చేస్తున్నారు. విద్యుత్తు యజమాన్యం గుర్తించి మీటర్ రీడింగ్ తోపాటు మిగతా 15 రోజులు 30 రోజులు పని దినాలు కల్పించాలనే వారి కోరిక న్యాయమైనదని మీటర్ రీడర్స్ వారు ఈ నెల 2 నుండి విద్యుత్ మీటర్ల రీడింగ్ లు తీయడం బందు



చేస్తూ హైదరాబాదులో ధర్నా చౌక్ దగ్గర ధర్నాకు పాల్పడుతున్న కార్మికులకు వెంటనే విద్యుత్ శాఖ యజమాన్యం వెంటనే మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులను పిలిపించి వారికి సంబంధించిన న్యాయపర విధులను అప్పగించాలని విద్యుత్ బిసి సంక్షేమ సంఘం కోరారు. విద్యుత్ బిసి సంఘ నాయకులు కోచం మారయ్య, కోటేశ్వరరావు, విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ యూనియన్స్ నాయకులు మునీర్, శ్రీకాంత్, సైదా, అజయ్ నాయక్, మన్సూర్ అలి, కోటేష్, నాగార్జున, కరుణాకర్ రెడ్డి,శ్రీను, వినోద్ కుమార్, సైదులు పాల్గొన్నారు.

## సోనాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేయుటకు అర్హులు కాదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలోని ఆపిల్ డయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్ సోనాలజిస్ట్ డాక్టర్ సోమ కిరణ్ ప్రాక్టీస్ చేయడానికి అర్హుడు కాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఆపిల్ డయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్‌ను శనివారం సీజ్ చేశారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, సూర్యాపేట అధ్యక్షతన పునర్విచారణ నిర్వహించారు. డాక్టర్ సోమ కిరణ్ సోనాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదని తేల్చింది. కమిటి నివేదిక ఆధారంగా సంబంధిత నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో చట్టవిరుద్ధంగా అల్ట్రాసౌండ్, స్కాన్ సేవలు అందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మున్సిపాలిటిలో 38వ వార్డు నుండి స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన గండూరి రమేష్, 39వ వార్డు నుండి గెలుపొందిన కౌన్సిలర్ దంతాల సాయి ప్రియను శనివారం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి డే కేర్ సెంటర్ (ప్రాణామ్)లో డాక్టర్ వీపూరి సుదర్శన్ ఆధ్వర్యంలో వీరిని సన్మానించారు. ఈ సందర్భంగా 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్ మాట్లాడుతూ వార్డుకే కాకుండా సూర్యాపేట మొత్తానికి కూడా సేవకుడిగా సేవలు చేస్తానన్నారు. తన జీవితాన్ని ప్రజల సేవకే అంకింత చేసినట్లు చెప్పారు. వయోవృద్ధులకి సేవ చేయడం అనేది నా బాధ్యతని ఏ సమస్య ఉన్నా తాను మున్సిపాలిటి ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్ధానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, సభ్యులు తోట రమేష్, మద్ది ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంఆర్‌ఒకు నాయకులు ఫిర్యాదు




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని 213 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని ఆక్రమించి భవన నిర్మాణం చేసిన తుర్కపల్లి మండల నాయకులపై చర్యలు తీసుకోవాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోట సురేష్‌లు శనివారం ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో 213 సర్వే నెంబర్‌లో తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి భవన నిర్మాణం చేశారని, అట్టి సమస్యపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రవికుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి, గత ప్రభుత్వంలో తాము ఫిర్యాదు చేసినప్పటికీ అధికార బలాన్ని ఉపయోగించి అప్పటి అధికారులను బయపెట్టి 213 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపించారు.

## పదవీ విరమణ సహజం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ పదవీ విరమణ సన్మానోత్సవాల్లో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్, కార్యనిర్వాహణ అధికారి శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్ పాల్గొన్నారు.





## విద్యార్థులకు తిథి భోజనం

**ప్రజాపక్షం/హాలియా:** పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ మాలే అరుణా సత్యనారాయణ రెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని పులిమామిడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. శనివారం అనుముల మండలం పులిమామిడి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ హోదాలో చక్కగా పాత్రలు పోషించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్రాచారి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు చేయూత




**ప్రజాపక్షం/హాలియా:** హాలియాలో నేరాల నియంత్రణకు ఉపయోగపడేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ చేయూతనిచ్చారు. హాలియాలో జరిగిన ఒక కార్యక్రమంలో రూ.25వేల విలువచేసే సీసీ కెమెరాలను మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ తన సొంత ఖర్చులతో పోలీస్ శాఖకు అందజేశారు. సిసి కెమెరాలను ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ల సమక్షంలో పోలీసులకు అందజేశారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామపంచాయతీలో ఉన్న పల్లెదవాఖానను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను,వ్యాక్సినేషన్,వ్యాక్సిన్ రిజిస్టర్, మందుల నిల్వలను పరిశీలించారు. సిబ్బంది నిరంతరము అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శాలిని,డాక్టర్ దీపక్, సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ అంశాలపై చర్చ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామపంచాయతీలో పల్లె ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే గ్రామం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని సర్పంచ్ వల్లముల సంతోష్ యాదవ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ప్రధానంగా మూడు అంశాలపై తీర్మానంచేశారు. డ్రైనేజీలో పూడికతీత, చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, సకాలంలో పూర్తి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండడమే ముఖ్యం



**ప్రజాపక్షం/హాలియా:** మనిషి ఎన్ని ఉన్న ఆరోగ్యంగా ఉండడమే ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ లోని అనుముల గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో కుందూరు ఇషాన్వి రెడ్డి ఆధ్వర్యంలో నిత్య వెల్ఫేర్ సొసైటీ సహకారంతో ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి విద్యను అభ్యసించిన ప్రాథమిక పాఠశాల, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి చదువు చెప్పిన పాఠశాలలో ఈ వైద్య శిబిరాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. కుందూరు రఘువీర్ రెడ్డి కూతురు ఇషాన్వీ రెడ్డి సొంత గ్రామమైన అనుముల మీద మమకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి చెప్పారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బిపి, డెంటల్, కంటి పరీక్షలు,స్త్రీల సమస్యలు ఉచితంగా పరీక్షించి వాటికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిత్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్ జి జి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, కాంగ్రెస్ నాయకులు కాకునూరు నారాయణ గౌడ్, వెంపటి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజనేయులు పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కళ ఇందిరమ్మ ఇల్లు



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** పేదోడి సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమని మిర్యాలగూడ నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గండ్రవానిగూడెం గ్రామంలో పలు ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీరాభిమాని నూతన ట్రాక్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కుక్కడం మాజీ సర్పంచ్ మునగాల రామచంద్రారెడ్డి యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, రావు ఎల్లారెడ్డి,మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, బొంగరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మండలంలోని కన్నెకల్, గారకుంటపాలెం, గోపాలపురం, కేశవపురం,ధర్మపురం, దాచారం గ్రామాలకు చెందిన సర్పంచులు శనివారం నల్లగొండ టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు,ఇతర అవసరాల రిత్య పట్టణానికి వెళ్లడానికి ఇబ్బంది కలుగుతుందని ప్రజల సౌకర్యార్థం నల్లగొండ నుండి వయా కన్నెకల్, నిడమనూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కలిసి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి సమస్యను పరిష్కరించాలని కోరామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో సర్నాల నాగరాజు, కృపాకర్, నాగరాజు, సరిత, దశరథ, జానయ్య, మనోజ్ పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని సైన్స్ ఫెయిర్లు విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిశోధన పట్ల బాల్యం నుంచే ఆసక్తిని పెంచుతాయని శిష్య పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ శిరీష అన్నారు. చైతన్య నగర్ లో గల శిష్యా పాఠశాల లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 100 రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. అదేవిధంగా 150 చార్టులను తయారు చేసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ లో రాణించాలని సూచించారు. నిజజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి





**ప్రజాపక్షం/చింతపల్లి :** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ చెల్లం పాండురంగారావ్ అన్నారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశం చేతుల మీదుగా స్టడీమెటీరియల్‌ను అందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అంధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, భాగ్యలక్ష్మి ,హేమ, వాణి, కుమారి, శ్రీలత, కృష్ణయ్య, శశికళ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జంట నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/ నలగొండ టౌన్ :** శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ దేవస్థానం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 41వ డివిజన్‌లో గల శ్రీనివాస్ నగర్ కాలనీలో భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి జంట నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శివలింగానికి అభిషేకం చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అత్యధికంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మెక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షుడు కానుగు కాటమయ్య గౌడ్, పబ్బతి యాదయ్య,శ్రీనివాస చారి,యానాల కరుణాకర్ రెడ్డి, రాజేష్, అర్చకులు పరాకాంతం మురళీకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## సమయస్ఫూర్తి సిపిఆర్



**ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూర్):** జాతీయ రహదారి65పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపాలమిత్ర సమయస్ఫూర్తి ఓ వ్యక్తికి పునర్జీవం ప్రసాదించింది. హైదరాబాద్ నుండి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సృజనా రెడ్డి (40) స్కూటీపై సూర్యాపేట వైపు వెళ్తుండగా కట్టంగూర్ పెట్రోల్ బంక్ సమీపంలో ముందున్న లారీని ఢీకొట్టి స్పృహ కోల్పోయాడు. రోడ్డుపై కుప్పకూలిన అతడిని గమనించిన గోపాలమిత్ర శ్రీనివాస్ వెంటనే సీపీఆర్ నిర్వహించి శ్వాస పునరుద్ధరించారు. కొద్దిసేపటికి స్పందన రావడంతో అక్కడున్నవారు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం బాధితుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అత్యవసర వేళ చాకచక్యంగా స్పందించి ప్రాణం కాపాడిన శ్రీనివాస్‌ను స్థానికులు అభినందించారు.

## మత్స్య సహకార సంఘం సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/వేములపల్లి :** మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని సహకార సంఘం అధ్యక్షులు పందిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించి మాట్లాడరూ చెరువు నిర్వహణ బాధ్యతలు సమష్టిగా తీసుకొని ఎవరికి లీజుకు ఇవ్వకుండా సభ్యులు నిర్వహించుకోవాలని సూచించారు. దీనికోసం సభ్యులందరూ తమకు చేతనైన పెట్టుబడులు పెట్టుకొని చెరువులో చేప పిల్లలను పోసుకొని దాని పర్యవేక్షణ బాధ్యతను కూడా తామే చూసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునికి లకు శాలువాలతో సత్కరించి షీల్డ్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్టల సందీప్ మాదిగ కుమార్ ఉప సర్పంచ్ మల్లయ్య యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, మధు, సాగర సంగం ఉపాధ్యక్షుడు దైద సౌలు,వార్డు మెంబర్లు, నాయకులు సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ప్రజాపక్షం/డిండి;** గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా మరియు అనధికారులుగా ఒక్క రోజు పాఠశాలను పరిపాలించారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్





**ప్రజాపక్షం/చండూరుః** విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి ఊట్కూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పుల్లెంల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరస్వతి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** గుండ్లపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శనివారం నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ నాగేశ్వర్‌రావు, భూక్య, ఉపాధ్యాయులు లింగయ్యపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరిచేందుకు మరిన్ని ఆవిష్కరణలు చేపట్టాలని మండల తహసీల్దార్ రఘు తెలిపారు. హాలియాలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం సైన్స్‌డే సంబరాలను ఘనంగా నిర్వహించారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని యాటకన్నా రెడ్డి కాలనీలో ఉన్న న్యూస్ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, స్పందన పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** శాస్త్ర, సాంకేతికలో దేశ ఔనత్యాన్ని చాటిచెప్పిన సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఎల్ఎస్ స్కాలర్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ చికూరి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, నాయిని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ఎస్‌వి మోడల్ హైస్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్. డైరెక్టర్ విశాలాక్షి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రదర్శనలు దోహద పడతాయన్నారు.

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** భారతదేశ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రపంచ దేశాలకు దిక్సూచి వంటిదని మన దేశ సైన్స్ ప్రాజెక్టులు నేడు అద్భుత ప్రగతిలో ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపల్ కలీం తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని వర్డ్ డీడ్ ప్రైమరీ స్కూల్ శాంతి నగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు, ఫ్రూట్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రతిభ చూపిన సైన్స్ ప్రా జెక్టులకు బహుమతులు అందచేశారు. కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాబీబా, అన్నపూర్ణ, నస్రీన్,ఆసియా,నిఖిత,ఫర్జానాపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని సంస్కృతి పాఠశాలలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ ప్రాజెక్టులు తయారు చేసి, తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.



## అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు గౌరవం

**ప్రజాపక్షం/త్రిపురారం :** ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే సమాజంలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని త్రిపురారం మండల విద్యాధికారి రవి నాయక్ అన్నారు. శనివారం త్రిపురారం జడ్పీ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న లక్ష్మి నరసయ్య దంపతులకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రవికుమార్ వెంకన్న శ్రీనివాస్ పద్మ విష్ణు వీరారెడ్డి వీరవెల్లి శీను సైదా నాయక్ కొండల్ జానకమ్మ సరోజ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశ ప్రగతికి మూలాలు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** విద్యార్థులే దేశ ప్రగతికి మూలాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి అయిందని, ఈ పాఠశాలలో ఎందరో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో స్థిరపడ్డారన్నారు. మండల విద్యాధికారి ధర్మానాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ కాంత్, ఉపేందర్,ముంతాజ్ బేగం,తావూరియా, స్పందన,అనిత, జ్యోతి,మీనా,రాణి పాల్గొన్నారు.



## నేటి నుండి రామలింగేశ్వర స్వామి జాత

**ప్రజాపక్షం/వేములపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో కాకతీయుల కాలం నుండి నేటి వరకు మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఆదివారం ఉదయం శ్రీ గణపతి పూజతో ప్రారంభం కానుంది, కోరిన వారికి కొంగు బంగారంగా కోరికలు తీర్చే శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ప్రతి ఏడాది కాముని పున్నమి రోజు ప్రారంభమై ఐదు రోజులపాటు కొనసాగుతుంది, ఈ జాతరలో ఎడ్ల పందాలు,కబడ్డీ,కోలాటం ,ప్రభాలతో భక్తులను ఆకర్షించుకుంటుంది, అలాంటి ప్రాచీనమైన జాతరలో భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/చింతపల్లి :** గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శాయాశక్తుల కృషి చేస్తానని ధైర్యపురి తాండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ అనితాదాసు అన్నారు. మండల పరిధిలోని ధైర్యపురి తాండా గ్రామపంచాయతీలో విద్యుత్ సరఫరా సరిగ్గా లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆ గ్రామ సర్పంచ్ అనితాదాసు స్పందించి విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి శనివారం గ్రామంలో నూతన కరెంట్ బుడ్డిని ఏర్పాటు చేశారు. వచ్చేది వేసవికాలం కావడంతో గృహాలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం లేకుండా బుడ్డిని ఏర్పాటు చేశామని సర్పంచ్ అన్నారు. దశలవారీగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిణి శారద బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** శివన్న గూడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.శారద మండల విద్యాధికారిగా స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం లో పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్‌జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్,మండల కమిటీ సభ్యులు ఈ.హనుమంతు,పి.అనురాధ, కె.శ్రీనయ్య,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎ.మాలతి, జయప్రద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఐ. నాగయ్య, లచ్చిరామ్ తదితరులు శుభా కాంక్షలు తెలిపిన్నారు.





## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి ఎంపియూపిఎస్ పాఠశాలలో విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషశ్రీ, శ్రీధర్, తిరుపతి, మౌనిక, ప్రియాంక, సర్పంచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయురాలు లక్ష్మి, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ మండలంలోని మాటూరులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల రమేష్‌పాల్గొన్నారు.

## ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్. హ్యూమన్ రైట్స్ డిపెండర్ హమీద్ షేక్ కొనియాడారు.పలు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పేద ముస్లింలకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ తన వంతు బాధ్యతగా చేయూతనందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ముజీబ్,రెహమాన్, నజీర్,బాబా,జహంగీర్ పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీల్లో భాగంగా శనివారం కేజీవీబి పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం పిల్లల చదువు మరియు హాస్టల్ వసతుల గురించి ఆయన తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి వంశీధర్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కేజీవీబి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలం తిమ్మారెడ్డి గూడెంలో పాడి గేదె విద్యుత్ ఘాతానికి గురై మరణించింది,పాడి రైతు లేకిరెడ్డి సంజీవరెడ్డి గేదెను పొలానికి తీసుకెళ్తుండగా గ్రామంలోని రహదారికి పక్కగా ఉన్న విద్యుత్ వైరు తగలడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన పాడి గేద విలువ రూ.60 వేలు ఉంటుందని తెలిపారు.గేదె విద్యుదాఘాతంతో మరణించిన విషయం తెలుసుకొన్న పశు వైద్యదికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని విచారణ చేశారు.

